TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440

RNI: TELTEL12349

మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 8 | 25- 3 - 2024 సోమవారం | పేజీలు : 6 | వెల.4/-



# కవితకు ఈడీ మరో షాక్!

- కవితకు ఎక్కడెక్కడ వ్యాపారాలు ఉన్నాయని ఆరా తీసేందుకు ఈడీ రంగం సిద్ధం
- తవ్వేకొద్దీ కవితకు సంబంధించిన బయటపడుతున్నా లింకులు
- తెరపైకి కవిత మేనల్లుడు మేక శరణ్ పేరు

హైదరాబాద్:
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను ఈడీ ఇప్పట్లో వదిలేలా లేదు.!. లెక్కలు తేల్చాల్సిందేనని గట్టిగానే ఉన్నారు అధికారులు. ఇప్పటికే ఈడీ సమన్లు ఇవ్వడం, విచారణ, అరెస్ట్.. కస్టడీ.. మళ్లీ సోదాలు ఇలా వరుస షాకులిచ్చిన అధికారులు త్వరలో మరో కీలక పరిణామంతో తెలంగాణలోకి రాబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటి వరకూ హైదరాబాద్ వేదికగా కవిత ఇంట్లో, బంధువుల ఇళ్లలో వరుస సోదాలు నిర్వహించిన ఈడీ.. కీలక పత్రాలు స్వాధీనం చేసుకోవడం, కస్టడీలో జరిగిన విచారణలోనూ కీలక సమాచారం సేకరించినట్లుగా తెలుస్తోంది. తవ్వేకొద్దీ కవితకు సంబంధించిన లింకులన్నీ ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. అందుకే ఇక మరింత స్పీడ్ పెంచి నిజామాబాద్‌పై ఫుల్ ఫోకస్ ఈడీ ఫోకస్ పెట్టిందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి.

**లెక్కలు తీస్తున్నారు..!**

నిజామాబాద్‌లో కవితకు ఉన్న ఆస్తులెన్ని..? ఏయే వ్యాపారాల్లో భాగస్వామిగా ఉన్నారు..? కవిత బినామీలు ఎవరు..? ఇలా అన్ని కోణాల్లోనూ ఈడీ సోదాలు జరపబోతున్నట్లు లీకులు వస్తున్నాయి. అయితే.. ఈ మధ్య జరిగిన సోదాలతో నిజామాబాద్‌కు లింకులు ఉన్నాయని తెలియవచ్చింది. దీంతో కవిత ఆస్తుల వ్యవహారాలపై సెంట్రల్ ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఇది పూర్తవ్వగానే.. కవితకు ఎక్కడెక్కడ వ్యాపారాలు ఉన్నాయని ఆరా తీసేందుకు ఈడీ రంగం సిద్ధం చేసిందట. అంతేకాదు.. కవిత భర్త, బంధువులు, కవితకు సన్నిహితంగా ఉండే వారి వివరాలను సైతం వెలికితీస్తున్నారు. ఇప్పటికే కవిత మేనల్లుడు మేక శరణ్ పేరు తెరపైకి రావడం.. విచారణలో అతనెవరు అని అడిగితే ఎలాంటి సమాధానం రాకపోవడంతో ఈడీ అధికారులకు మరిన్ని సందేహాలు వస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే మళ్లీ సోదాలు షురూ చేయాలని ఈడీ అధికారులు భావిస్తున్నారట. మొత్తానికి చూస్తే.. కవిత త్వరలోనే మరో ఝలక్ తగలనుందని స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు.



## భానుడి ప్రతాపం

- రానున్న ఐదు రోజులు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే ఛాన్స్..
- వాతావరణ కేంద్రం హెచ్చరిక

తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఐదు రోజులపాటు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇవాళ్టి నుంచి 5 రోజల పాటు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని, సాధారణం కంటే 2 నుంచి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదయ్యే ఛాన్స్

మిగతా 2



## లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి డబుల్ డిజిట్ సీట్లు

హైదరాబాద్: బీజేపీ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాడు బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ నేతలు సునీల్ బన్సల్ చంద్రశేఖర్, బండి సంజయ్, లక్ష్మణ్, మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.

వివరాలు 2

## యూట్యూబ్ ఛానల్లకు కేటీఆర్ వార్నింగ్



**పరువు నష్టం దావా వేస్తాం**

హైదరాబాద్: బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన యూట్యూబ్ ఛానళ్లు కొన్ని, ఎలాంటి ఆధారాలు లేకుండా అడ్డగోలుగా, అసత్యాలను పదేపదే ప్రసారం చేస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా థంబ్‌నెయిల్స్ పెడుతూ, వార్తల పేరుతో శుద్ధ అబద్దాలను చూపిస్తున్నాయని మండిపడ్డారు.
గుడ్డి వ్యతిరేకత వలనో లేదా

మిగతా 2




## మందు బాబులకు బ్యాడ్ న్యూస్

**రేపు వైన్ షాప్‌లు బంద్**

హైదరాబాద్:
జంటనగరాల్లో సోమవారం వైన్ షాప్‌లు మూతపడనున్నాయి. బార్ అండ్ రెస్టారెంట్లు, కల్లు దుకాణాలు కూడా బంద్ పెట్టాలని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. హోలీ సందర్భంగా హైదరాబాద్, సైబరాబాద్ తోపాటు రాచకొండ కమిషనరేట్ పరిధిలో మద్యం అమ్మకాలు జరగకుండా వైన్స్‌ను మూసి ఉంచాలని సూచించారు.
అయితే, స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్బులకు మాత్రం ఈ ఆదేశాల నుంచి మినహాయించారు. ఈమేరకు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్‌లు ఆదేశాలు జారీ చేశారు.
ఈ నెల 25 ఉదయం 6 గంటల నుంచి 26న ఉదయం 6 గంటల వరకు మద్యం షాపులు, కల్లుదుకాణాలు, రెస్టారెంట్లు మూతపడనున్నాయి. హోలీ వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో

మిగతా 2



## అందుకే కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు..

హైదరాబాద్: ఈడీ కేసుల పేరుతో ఎన్నికల ముందు ప్రతిపక్షాల నోరు నొక్కాలని కేంద్ర బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మాజీ మంత్రి జి.జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.

వివరాలు 2

## జనసైన్యం ఫుల్ జోష్..

మరో 11 మంది అభ్యర్థులను ప్రకటించిన పవన్



వివరాలు 2

# భానుడి ప్రతాపం

మొదటిపేజీ తరువాయి

ఉందని తెలిపింది.
'రాష్ట్రంలో ఆదివారం నుంచి పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతాయి. దక్షిణ దిశ నుంచి కింది స్థాయి గాలులతో వచ్చే 5 రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరుగుతాయి' అని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇప్పటికే ఎండలు మండుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ ఎండలు మరింత పెరిగే ఛాన్స్ ఉండటంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి
# డబుల్ డిజిట్ సీట్లు

హైదరాబాద్: బీజేపీ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాడు బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ నేతలు సునీల్ బన్సల్ చంద్రశేఖర్, బండి సంజయ్, లక్ష్మణ్, మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పైన నేతలు చర్చించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో మెజార్టీ పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా కార్యాచరణ చేపట్టామని తెలిపారు.

### కవితకు 'ఈడీ' మరో ఊహించని షాక్!

తెలంగాణలో కూడా పార్లమెంట్ ఎన్నికల్లో తమకు మంచి సానుకూల వాతావరణం ఉందని తెలిపారు.ప్రతి పోలింగ్ బూత్‌లో ముఖ్యమైన నాయకుడిని సమన్వయ కర్తగా నియమించుకోవలని కోరారు. ప్రతి ఇంటికెళ్లి ప్రతి ఓటరును కలవాలని కేడర్‌కు సూచించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జీవితంలో ప్రధాని కాలేరన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను అమలు చేయదని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీకి డబుల్ డిజిట్ సీట్లు వస్తాయని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# అందుకే కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు..

హైదరాబాద్: ఈడీ కేసుల పేరుతో ఎన్నికల ముందు ప్రతిపక్షాల నోరు నొక్కాలని కేంద్ర బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మాజీ మంత్రి జి.జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ వల్ల బీజేపీ రాబోయే ఎన్నికల్లో ఓడిపోతుందని ప్రధాని మోదీ అండ్ కో భయపడ్డారని విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని ఈడీ విచారించాలని డిమాండ్ చేశారు. లిక్కర్ కేసులో రెండేళ్లుగా ఆధారాలున్నాయని కిషన్‌రెడ్డి చెబుతున్నారని.. మరి ఆధారాలను ఈడీకి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని కేసీఆర్ గొంతును బీజేపీ నేతలు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

### జగిత్యాల డ్రగ్స్ కేసులో మరో సంచలన కోణం..
### గంజాయి ఇచ్చి మరీ ఓ యువతిపై..

రాష్ట్రంలో రైతులు దారుణమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. లక్షలాది ఎకరాల పంట పొలాలు ఎండి పోతున్నాయని చెప్పారు. కాళేశ్వరంలో కుంగిన పిల్లర్ల పేర్లు చెప్పి కాంగ్రెస్ నేతలు రాజకీయం చేస్తున్నారన్నారు. హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కరువు కమ్మకొస్తున్నా రేవంత్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సాగర్ డ్యాం పైకి వెళ్లాలంటే భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి నీళ్ల మీద పరిజ్ఞానం లేదని చెప్పారు. కోమటిరెడ్డి నల్గొండలో ఇండ్లు కట్టుకునే పేదల నుంచి రూ.50వేలు వసూలు చేస్తున్నారని జగదీష్ రెడ్డి మండిపడ్డారు.

# మందు బాబులకు బ్యాడ్ న్యూస్

మొదటిపేజీ తరువాయి

భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

### ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే రంగు పడుంది

హెూలీ ఆనందంగా, ఇతరులకు ఇబ్బంది కలగకుండా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. రోడ్లపై ఇష్టారీతిన వేడుకలు జరుపుకుంటూ వచ్చీపోయే వారికి ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్లపై వెళ్లే వారిపై, వాహనదారులపై రంగులు చల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా వాహనాలతో రోడ్లపైకి వచ్చి గుంపులు గుంపులుగా ప్రయాణించ వద్దని సూచించారు.

# యూట్యూబ్ ఛానల్లకు కేటీఆర్ వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

అధికార పార్టీ ఇచ్చే డబ్బులకు ఆశపడి ఇలాంటి నేరపూరితమైన, చట్టవిరుద్ధమైన వీడియోలను, ఫేక్ న్యూస్‌లను ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఇది వ్యక్తిగతంగా తనతోపాటు, బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగానే జరుగుతున్నదని భావిస్తున్నామని పేర్కొన్నారు. కేవలం ప్రజలను అయోమయానికి గురి చేసి, తప్పుదోవ పట్టించేందుకు చేస్తున్న చర్యగా భావిస్తున్నామని తెలిపారు.
గతంలో తమపై అసత్య ప్రచారాలను, అవాస్తవాలను ప్రసారం చేసిన, ప్రచురించిన మీడియా సంస్థలపైన కూడా న్యాయపరమైన చర్యలు ప్రారంభించామని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం కొన్ని యూట్యూబ్ ఛానల్స్ చేస్తున్న ఈ దుర్మార్గపూరిత, కుట్రపూరిత చర్యలను చట్టబద్ధంగా ఎదుర్కొంటామని తెలిపారు. అసత్యాలను అదే పనిగా ప్రచారం చేసి, అడ్డమైన థంబ్‌నెయిల్స్‌తో వార్తల పేరిట ప్రాపగండాకు పాల్పడుతున్న యూట్యూబ్ ఛానళ్లపైన పరువు నష్టం కేసులు నమోదు చేయడంతో పాటు క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు.దీంతోపాటు ఆయా యూట్యూబ్ ఛానళ్లను నిషేధించాలని యూట్యూబ్‌కి అధికారికంగా ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఇప్పటికైనా తమ తీరు మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తూనే, కుట్రపూరితంగా వ్యవహారం నడిపే యూట్యూబ్ ఛానళ్లు చట్ట ప్రకారం తగిన శిక్షకు సిద్దంగా ఉండాలని హెచ్చరించారు.

# జనసైన్యం
# ఫుల్ జోష్..

విజయవాడ
ఏపీలోప్రతి పక్ష త్రికూటమి సీట్ల ఒప్పందం ఓ కొలిక్కి వచ్చిన నేపథ్యంలో.. జన సేన అసెంబ్లీ అభ్యర్థుల పేర్లు అనధికారికంగా ఖరారు కాగా%ొా% ఇక జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటనే ఆలస్యం. ఇప్పటికే టిక్కెట్లు ఖరారైన సమాచారంతో అభ్యర్థులు తమ ఇలాఖాల్లో తమ కార్యాచరణ ప్రారంభించారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి మధ్య సీట్ల ఎంపిక పూర్తి కావొచ్చింది. టీడీపీ ఐదారు మినహా అన్నింటినీ ప్రకటించింది. ఇప్పుడు జనసేన వంతైంది. ఇప్పటివరకు కేవలం ఏడు సీట్లను మాత్రమే ప్రకటించింది. మిగతా సీట్లను పెండింగ్‌లో పెట్టింది. కొన్ని నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులతో పార్టీ అధినేత అంతర్గత మంతనాలు సాగించారు.

### 11 మంది అభ్యర్థుల ఎంపిక..

తాజాగా 11 స్థానాలకు ఎంపిక చేసిన అభ్యర్థులను పిలిపించి పవన్కళ్యాణ్ విధివిధానాలను స్పష్టం చేశారు. అంతేకాదు ప్రచారంలోకి దిగాలని పవన్ నుంచి స్పష్టమైన సంకేతాలు వెళ్లాయి. ఉమ్మడి విశాఖ జిల్లా పెందుర్తి నుంచి పంచకర్ల రమేష్‌బాబు, యలమంచిలి నుంచి సుందరపు విజయకుమార్, విశాఖ దక్షిణ నుంచి వంశీకృష్ణయాదవ్ ఉన్నారు. తూర్పుగోదావరిరాజోలు నుంచి దేవ వరప్రసాద్, పి.గన్నవరం నుంచి గిడ్డి సత్యనారాయణ దాదాపు సీట్లు ఖరారు చేసినట్టు తెలుస్తోంది.ఇక పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం నుంచి చిర్రి బాలరాజు, ఉంగుటూరు నుంచి పత్సమట్ల ధర్మరాజు, నర్సాపురం బొమ్మడి నాయకర్, భీమవరం నుంచి పులపర్తి ఆంజనేయులు, తాడేపల్లిగూడెం నుంచి బొలిశెట్టి శ్రీనివాస్‌లకు దాదాపుగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది.

### తిరుపతిలో బుజ్జగింపులు..

తిరుపతి నుంచి ఆరణి శ్రీనివాసులు దాదాపు ఖాయమైనట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ సీటు విషయమై తిరుపతి జనసేన నేతలను పిలిచి నాగబాబు మాట్లాడారు. ఇక్కడి నుంచి హరిప్రసాద్, కిరణ్‌రాయల్, టీడీపీ నుంచి సుగుణమ్మతోపాటు మరో ఇద్దరు నేతలు టికెట్‌ను ఆశిస్తున్నారు.మరో మూడు స్థానాల్లో అభ్యర్థులు ఎవరన్నది తేలాలి. ముఖ్యంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండ, కృష్ణాజిల్లాలోని అవనిగడ్డ, కడప జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గాల అభ్యర్థులను ఖరారు చేయాలి.

### తుది దశలో బీజేపీ కసరత్తు

ఏపీలో సీట్ల కసరత్తును బీజేపీ హైకమాండ్ ముమ్మరం చేసింది. ఆలస్యమైన కొద్దీ ఆశావహుల్లో టెన్షన్ పెరుగుతోంది. దీనికితోడు సమయం దగ్గరపడుతుండడంతో అటువైపు దృష్టి సారించింది. ఇందులో భాగంగా శనివారం బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీ అయ్యింది. పెండింగ్‌లోని స్థానాలపై ఫోకస్ చేసింది. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల ముఖ్యనేతలతో మంతనాలు సాగించినట్టు సమాచారం. ఆరు ఎంపీ సీట్లకు బీజేపీ పోటీ చేస్తోంది.

ఎవరెవరు ఎక్కడైతే బాగుంటుందని నేతలతోపాటు సర్వేల ఆధారంగా ఎంపిక పూర్తి చేసినట్టు తెలుస్తోంది. వీటిలో అరకు, విజయనగరం, అనకాపల్లి, రాజమండ్రి, నరసాపురం, రాజంపేట, తిరుపతి, కడప, ఒంగోలు, అనంతపురం ఉన్నాయి. వీటిలో ఆరు నియోజకవర్గాల నుంచి బీజేపీ పోటీ చేయనుంది. మిగతా నాలుగింటిలో టీడీపీ బరిలోకి దిగనుంది. ఇక టీడీపీ ఇప్పటికే 13 సీట్లకు ఎంపీ అభ్యర్థులను ప్రకటించింది. మచిలీపట్నం సీటును దాదాపు బాలశౌరికి జనసేన ఓకే చెప్పినట్టు సమాచారం. కాకినాడ సీటును మాత్రం పెండింగ్‌లో పెట్టింది. ఇందులో నాగబాబు దిగుతారా? లేక ఉదయ్ దిగుతారా? అన్నది సస్పెన్స్ గా మారింది.

### బెజవాడ పశ్చిమలో సుజనా చౌదరి..

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా సృజనా చౌదరి పేరును ఖరారు చేసినట్టు ఇక్కడి రాజకీయాల్లో హల్చల్ చేస్తోంది. ఆర్ఎస్ఎస్ క్రియాశీలుడిగా వీహెచ్ పీ నేత శ్రీరామ్ పేరును బీజేపీ అధిష్టానం పరిశీలిస్తుండగా తెలుగుదేశం పార్టీని వీడిప్పటికీ బీజేపీలోకి చేరిన రాజ్యసభ సభ్యుడు సృజనా చౌదరి విజయవాడ పశ్చిమ టిక్కెట్టు ఆశిస్తున్న విషయం తెరమీదకు వచ్చింది.ఇందులో భాగంగా బీజేపీ కూడా సముఖతగా వ్యక్తం చేస్తోంది. .టీడీపీ అధికారంలోకి వస్తే పొత్తులో భాగంగా బీజేపీకి రాష్ట్ర మంత్రి వస్తుంది, ఈ స్థితిలో ఎన్టీఆర్ జిల్లా నుంచి సృజనా చౌదరి కి అవకాశం ఉంటుందని బీజేపీ పెద్దలు భావిస్తూ ఉన్నారు.. తెలుగుదేశం పార్టీలోని బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా కూడా సృజనా చౌదరి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నారు.. జలీల్ ఖాన్విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ సీటును కోరేందుకు మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ కాంగ్రెస్లో చేరుతున్నారు. ముస్లింల కోటలో బలమైన అభ్యర్థిగా సుజనాచౌదరిని బరిలోకి దించాలని బీజేపీ భావిస్తుంటే.. కాంగ్రెస్ నుంచి జలీల్ ఖాన్, వైసీపీ నుంచి ఆసిఫ్ పేర్లు అభ్యర్థులగా దాదాపు ఖరారు అయినట్లేని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# జగిత్యాల డ్రగ్స్ కేసులో మరో సంచలన కోణం..

## గంజాయి ఇచ్చి మరీ ఓ యువతిపై..

జగిత్యాలలో తీవ్ర కలకలం రేపిన డ్రగ్స్ కేసులో తాజాగా మరో షాకింగ్ కోణం వెలుగులోకి వచ్చింది. పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థినిని గంజాయికి బానిస చేసి, ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది. ఏ తండ్రి అయితే ఈ గంజాయి వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేశారో, ఆయన కుమార్తెపైనే దుండగులు ఈ దారుణానికి ఒడిగట్టినట్టు తేలింది. ఏడాది కాలంగా ఆ బాలికపై అత్యాచారం చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. ఆ నిందితులను ప్రేమ్, వెంకటేశ్, నితిన్‌గా గుర్తించారు. వారిపై పోక్సో, %చీణూా% యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. మరిన్ని ఆధారాలు సేకరించేందుకు దర్యాప్తు చేస్తున్నారు.

### విశాఖ డ్రగ్స్ కేసులో అంతర్జాతీయ ముఠాలు!
### ABN ఛానల్ ఫాలో అవ్వండి

కాగా.. ఎప్పుడూ ఆనందంగా, ఎంతో హుషారుగా కనిపించే కూతురిలో మార్పు రావడాన్ని ఓ తండ్రి గమనించారు. ఏమైందోనని ఆరా తీయగా.. ఆమె గంజాయికి బానిస అయ్యిందని, ఆమెపై అత్యాచారం కూడా జరిగిందని తండ్రి గుర్తించారు. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వాళ్లు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. తమకు లభించిన సమాచారం ఆధారంగా.. ఐదుగురు సభ్యులతో కూడిన ఓ ముఠాని అరెస్ట్ చేశారు. చిన్నచిన్న ప్యాకెట్ల రూపంలో వీళ్లు డ్రగ్స్ విక్రయిస్తున్నారని, చదువు మానేసి వాళ్లు ఈ దందా నడుపుతున్నారని వెల్లడైంది. విశాఖపట్నంలోని సీలం నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి, జగిత్యాలలో అమ్ముతున్నట్టు కనుగొన్నారు. పాఠశాల విద్యార్థుల్ని టార్గెట్ చేసుకొని, మాయమాటలతో వారిని బుట్టలో పడేసి, గంజాయికి బానిసలు చేశారు.

### జగిత్యాల డ్రగ్స్ కేసులో బ్లాస్టింగ్ ట్విస్ట్.. చదువు మానేసి మరీ..

ఆ గంజాయి ముఠా చేసిన పనికి మొత్తం 10 మంది పదో తరగతి విద్యార్థినులు.. మత్తుకి అలవాటు పడినట్లు అధికారులు గుర్తించారు. వాళ్లు పూర్తిగా కోలుకునేందుకు గాను రిహాబ్ సెంటర్‌కు తరలించారు. మరోవైపు.. ఓ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ ముగ్గురు నిందితుల్ని గుర్తించి, వారిపై సంబంధిత సెక్షన్ల కింద నమోదు చేశారు. అలాగే.. ఈ ముఠా వెనుక ఇంకా ఎవరున్నారనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. ఈ డ్రగ్స్ వ్యవహారంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. నిందితుల్ని కఠినంగా శిక్షించాలని, డ్రగ్స్ సరఫరాకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

# వడ్డీ వ్యాపారి బరితెగింపు..
# యువకుడిపై దాడి.. ఎందుకంటే..?



వికారాబాద్: వడ్డీ వ్యాపారుల ఆగడాలు శృతి మించుతున్నాయి. అవసరం ఉందని డబ్బు తీసుకుంటే వడ్డీకి వడ్డీ జమ చేసి ముక్కు పిండి వసూల్ చేస్తున్నారు. మరికొందరు తీసుకున్న డబ్బులు ఇవ్వకపోతే భౌతిక దాడులకు తెగబడుతున్నారు. ఇలాంటి ఘటన వికారాబాద్ జిల్లాలో జరిగింది. తీసుకున్న నగదు ఇవ్వడం లేదని, వడ్డీ కూడా కట్టడం లేదని ఒకతినిపై ఓ వడ్డీ వ్యాపారి దాడికి తెగబడ్డారు. చేతులతో కొడుతూ, కాళ్లతో తంతూ విచక్షణ రహితంగా ప్రవర్తించాడు. అక్కడున్న కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేయడంతో తెగ వైరల్ అవుతోంది.

### ఏం జరిగిందంటే..?

తాండూరులో గల రాజీవ్ కాలనీకి చెందిన బాలయ్య (%ద్ఘిశ్రీఖఋష్ట%) తన అవసరాల కోసం మేతరి రవి వద్ద అప్పు తీసుకున్నాడు. మూడు నెలల క్రితం రూ.5 వేల అప్పు తీసుకున్నాడు. అప్పు తీసుకున్నప్పటి నుంచి వడ్డీ కూడా కట్టడం లేదు. దీంతో వడ్డీ వ్యాపారి (%వీశీఅవఎశ్రీవఅవతీ%) రవి యువకుడిని తన ఇంటికి తీసుకెళ్లాడు. అప్పు గురించి అడిగాడు. ఫోన్ చేస్తా.. అప్పు కడతానని చెప్పిన రవి వినిపించుకోలేదు. ఇప్పటికే 3 నెలలు అవుతుంది.. అసలు లేదు, వడ్డీ కట్టడం లేదన్నారు. ఆ వీడియోలో మిగతా వారి మాటలు వినిపించాయి. వ్యాపారి రవిని కొట్టొద్దు.. కొట్టొద్దు అని చెప్పినా వినిపంచుకోలేదు. తన చేతులు, కాళ్లకు రవి పని చెబుతూనే ఉన్నాడు.

### కుమారుడు చెప్పినా నో

చివరికీ రవి కుమారుడు నాన్న వద్దు కొట్టొద్దు.. ఇప్పటికే చాలా కొట్టావు అని చెప్పడం ఆ వీడియోలో వాయిస్ వినిపించింది. తన డబ్బులు తనకు ఇవ్వాలి అన్నట్టు రవి మొండిగా ప్రవర్తించాడు. బాలయ్యపై విచక్షణరహితంగా దాడి చేశాడు. ఆ వీడియో చూసిన పలువురు వడ్డీ వ్యాపారి రవి తీరును ఖండించారు. బాలయ్యపై ఇలా దాడి చేయడం తగదని అంటున్నారు. రవిపై పోలీసులు కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్టీసీ బస్సులో నగదు తరలింపు.. ఎంత అంటే..?



హైదరాబాద్: దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల సందడి నెలకొంది. ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటిస్తున్నాయి. టికెట్ వచ్చిన అభ్యర్థులు ప్రలోభాల కోసం నగదు, మద్యం , చీరలు ఇతరత్రా బహుమతులను సిద్ధం చేస్తున్నారు. రూ.50 వేల కన్నా ఎక్కువ నగదు తీసుకెళ్తే సరైన ధృవపత్రం చూపించాల్సి ఉంటుంది. నగదుకు సంబంధించి వివరాలు తెలియజేయకుంటే పోలీసులు సీజ్ చేస్తున్నారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రలోభాల పర్వానికి తెర తీస్తున్నారు. భారీగా నగదు తరలిస్తున్నారు. కార్లలో తరలిస్తే అనుమానం వస్తుందని కొందరు బస్సుల్లో కూడా నగదు పంపిస్తున్నారు. హైదరాబాద్ శివారులో ఓ బస్సులో భారీగా నగదు పట్టుబడింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ వద్ద గల రాయికల్ టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. కార్లు, ఇతర వాహనాలతోపాటు ఆర్టీసీ బస్సును కూడా తనిఖీ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.16.50 లక్షలను తరలిస్తున్నారు. దాంతోపాటు వెండి కూడా ఉంది. హైదరాబాద్ నుంచి వనపర్తి వస్తున్న జయదేవ్ అనే వ్యక్తి నగదు, వెండి తరలిస్తున్నాడు. అతడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. సిటీ శివారులో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు చేపట్టారు.

# రైతు మృతికి కారణమైన వారిని సస్పెండ్ చేయాలి

- రఘుపతి నుంచి తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలి
- వెంటనే భూమిని పట్టా ఎక్కించాలి లేనియెడల తహసీల్దార్ కార్యాలయంను ముట్టడి ఇస్తాం
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి





మన సాక్షి గొంతుక ప్రతినిధి/బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లాబచ్చన్న పేట మండలంలో రైతు రఘుపతి మృతికి కారణమైన రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలి అనితీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలి అనివెంటనే భూమిని పట్టా ఎక్కించాలి లెనియెడల గ్రామం, మండల ప్రజలందరం కలిసి తహసీల్దార్ కార్యాలయం ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్నిహేచ్చరించారు. ఆదివారం బచ్చన్న పేట మండలంలోని పడమటి కేశవపూర్ గ్రామానికి చెందిన కొమ్మాట రఘుపతి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడారు,కొమ్మాట రఘుపతి అనే రైతు దురుద్రుష్టవశాత్తు ఊరివేసుకొని చనిపోవడం చాలా బాధాకరం,వారి కుటుంబమే కాకుండా గ్రామస్తులంతా జరిగిన కారణాలను చాలా భాదతో చెప్పారు,భూమి రికార్డులు రఘుపతి పేరున ఎక్కకపోవడంతో చివరికి రెవెన్యూ అధికారులకు డబ్బులు ఇచ్చి 18నెలలు దాటిన కూడా చివరికి ఆ భూమి ఎక్కడం వీలు కాదని వారు చెప్పడంతో మనస్తాపం చెందాడు,ఇవ్వాళ ప్రభుత్వం మారిన తరువాత మరిన్ని పైసలు ఎక్కువ ఇవ్వాలని అధికారులు డిమాండ్ చేయడం, అధికారులకు ఒక విచ్చలవిడి తనంగా మారింది,ప్రజలను, రైతులను ఆదుకోవడానికి గత ప్రభుత్వం ఒక ధరణిని తీసుకవచ్చి దాదాపుగా 95శాతం మంది రైతులకు ఉపయోగపడెలా చేసింది,ఎక్కడ ఎక్కడా అయితే సమస్యలు ఉన్నాయో వాటిని తొలగించడం కోసం ఈ ప్రభుత్వాలు చూడాలి తప్పా.. ఒకరి మీద ఒకరు నెపం పెట్టి గత ప్రభుత్వాలు చేయలేదని చెప్పడం సరికాదు.. పేద రైతుకు న్యాయం చేయాలి,వారికి ఎక్కడ ఏమి సమస్యలున్నా పరిష్కారం చేయడానికి ఒక రెవెన్యూ సదస్సు పెడుతాం అన్నారు..అందులో భాగంగా రోజుకో స్టేట్మెంట్ కూడా ఇస్తున్నారు..ఇప్పటికి 100రోజులు అయిపోయింది,కానీ ప్రకటనలకే మిగిలిపోయిందికలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్ లకు విధులను పంచి రైతుల పరిష్కారంకు కృషి చేస్తున్నామన్నారు..కానీ ఎందుకు ఈరోజు పేద రైతు భూమి తనకు ఎక్కలేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..రూ. 6లక్షలు డబ్బులు వసూలు చేయడమే కాకుండా మరల డబ్బులు కావాలని రెవెన్యూ అధికారులు వేధింపులకు గురిచేయడంతో మనస్తాపం చెంది రఘుపతి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.రెవెన్యూ అధికారులు రఘుపతి దగ్గర తీసుకున్న డబ్బులు వెంటనే ఇవ్వాలి.. ఆయన పేరు మీదపట్టాఎక్కించాలి,అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.లేనియెడల గ్రామం, మండల ప్రజలందరం కలిసి తహసీల్దార్ కార్యాలయం ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హేచ్చరించారు, ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతుబంధు అధ్యక్షులు రమణారెడ్డి చల్ల ఇండస్ట్రీస్ అధినేత చల్ల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, తదితరులు బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కురుమలను గుర్తించిన బిఆర్ఎస్ పార్టీ

మనసాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కురుమ సంఘం నాయకుడు ఏంటే శ్రీనివాస్ మాట్లాడుతూ,బిఆర్ఎస్ పార్టీ క్యామ మల్లేశం,కు భువనగిరి పార్లమెంట్ టికెట్ కేటాయించడం హర్షించదగ్గ విషయమని బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం చంద్రశేఖర్ రావుకు కురుమల మద్దతు ఉంటుందని అలాగే భువనగిరి పార్లమెంట్ కేటాయించి నందుకు క్యామ మల్లేశం ను బారి మెజార్టీతో గెలిపించు కుంటామని, అతనికి బచ్చన్నపేట మండలం కురుమ సంఘం తరఫున శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.

# కొత్వాల్ గూడలో మల్లన్న కళ్యాణంలో పాల్గొన లిమ్స్ హాస్పిటల్ ఎండీ రాంరాజ్

## డాక్టర్ రాంరాజ్ శాలువతో సత్కరించిన గ్రామ పెద్దలు






మన సాక్షి గొంతుక :తెలంగాణ బ్యూరో

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కొత్వాల్ గూడ లో మల్లన్న కళ్యాణం, లో పాల్గొన్నా లిమ్స్ డాక్టర్ ఎండీ రాం రాజ్, డాక్టర్ సంతోష్,పాల్గొన్నారు, ప్రతి సంవత్సరం జరిగే కళ్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసినారు. లిమ్స్ హాస్పటల్ డాక్టర్ ఎండి రామ్ రాజ్ పూజలో పాల్గొన్నారు.పరమశివుని ఆశీస్సులు,తీర్తప్రసాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామశివుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషన్లో మెలగాలని ఆ దేవున్ని కోరుకున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పరమశివుని ఆశీస్సులు తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

# మండల ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు

## కేశంపేట మండల జడ్పీటీసీ తాంద్ర విశాలా శ్రావణ్ రెడ్డి

మన సాక్షి గొంతుక :తెలంగాణ బ్యూరో



రంగా రెడ్డి జిల్లా కేశంపేట మండల పరిధిలోని, కాంగ్రెస్ నాయకు రాలు, కేశంపేట మండల జడ్పీటీసీ తాంద్ర విశాలా శ్రవణ్ రెడ్డి, మీడియాతో మాట్లా డుతూ ప్రజలం దరూ సుఖ సంతోషాలతో హెూలీ పండుగను ఆనందోత్సవాల మధ్య ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ హెూలీ పండుగను జరుపుకోవాలని ప్రజలందరికీ హెూలీ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. హెూలీ పండుగ వచ్చిందంటే ప్రజలంతా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ చిన్న పెద్ద తేడా లేకుండా ఈ హెూలీ ని జరుపుకుంటారని వారు అన్నారు. హెూలీ హెూలీల రంగ హెూలీ చమ్మకేళిల హెూలీ అమ్మలక్కలు ఇంటింటికి తిరుగుతూ తోచినంత సహాయం చేయమని అడుగుతారు దానితో వారంతా కలిసి చిన్నపాటి దావత్ ని ఏర్పరచుకుంటారు. ప్రజలందరూ కెమికల్ తో తయారైన రంగులను సాధ్యమైనంత వరకు తక్కువగా వాడి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్త తీసుకోవాలని వారన్నారు.

# మండల ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్

మన సాక్షి గొంతుక : బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండల ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలం దరూ సుఖ సంతోషాలతో హెూలీ పండుగను ఆనం దోత్సవాల మధ్య ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ హెూలీ పండుగను జరుపుకోవాలని ప్రజలందరికీ హెూలీ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. హెూలీ పండుగ వచ్చిందంటే ప్రజలంతా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ చిన్న పెద్ద తేడా లేకుండా ఈ హెూలీ ని జరుపుకుంటారని వారు అన్నారు.

హెూలీ హెూలీల రంగ హెూలీ చమ్మకేళిల హెూలీ అమ్మలక్కలు ఇంటింటికి తిరుగుతూ తోచినంత సహాయం చేయమని అడుగుతారు దానితో వారంతా కలిసి చిన్నపాటి దావత్ ని ఏర్పరచుకుంటారు. ప్రజలందరూ కెమికల్ తో తయారైన రంగులను సాధ్యమైనంత వరకు తక్కువగా వాడి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్త తీసుకోవాలని వారన్నారు.

# కేసిరెడ్డిపల్లిలో బీరప్ప పండుగ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట మండ లంలోని కేసిరెడ్డిపల్లి కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరప్ప పండుగ కోసం లగ్న పత్రిక నిర్వహించారు, అనం తరం కురుమ కుల



స్తులంతా కలిసి,జల్లి కడవలతో పాలు నీళ్ల నెయ్యి పోశారు ఏప్రిల్ 27 తారీకు మొదలుకొని ఏప్రిల్ 29 తారీకు నాడు బీరప్ప కామరతి కళ్యాణం నిర్వహి స్తామని, ఒగ్గు పూజారులు తెలిపారు, అని దీనికి అందరు కురుమ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించామని ఈ కార్యక్రమంలో జక్కుల పెద్దమనిషి కనకయ్య సిమ్మ నరసింహులు కొల్లే మల్లయ్య జక్కుల అయ్యాలం రాజయ్య ఎల్లయ్య లక్ష్మణ్ పరశురాములు గిరి బీరయ్య రాములు ప్రశాంత్, పండుగ ఏలాంటి ఇబ్బంది లేకుండా జరుపుకుంటామని అందరూ సహకరించాలి అన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం



మనసాక్షి గొంతుక/మేడ్చల్ మల్కాజ్గిరి/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్

కుత్బుల్లాపూర్ నియోజవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజవర్గం లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి మంత్రివర్యులు రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి విచ్చేయుచున్నందున ఆ సమావేశం విజయవంతం చేయడం కోసం కుత్బుల్లాపూర్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ 26న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేహానికి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు హాజరయ్యేలా నాయకులు సమన్వయము చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్, NMC ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి, దుండిగల్ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి, బాచుపల్లి కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణ రెడ్డి, NMC మైనారిటీ చైర్మన్ అంజద్, కాంగ్రెస్ నాయకులు సంజీవ్ రెడ్డి, శివ కుమార్, ఎల్లయ్య కాకా, డివిజన్ నాయకులు MD.లాయక్, నరేందర్ రెడ్డి, పండరి, పెరికె శివ, సంతోష్, శ్రీధర్ రెడ్డి, జాకీర్, రాధాకృష్ణ, బేకు శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, జక్కుల మహేష్ యాదవ్, మహిళా నాయకులు కౌసల్య, గంగుల అంజలి యాదవ్, SK. రఫియా బేగం, సుజాత యాదవ్, NSUI నాయకులు, యూత్ నాయకులు, INTUC నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహం మహేశ్వరం రామకృష్ణగా గుర్తింపు

## షాద్ నగర్ ఏ ఎస్ ఐ రామచందర్ వెల్లడి

మన సాక్షి గొంతుక:-



భార్య భర్తల గొడవలతో మనస్థాపాన్ని గురై మహేశ్వరం రామకృష్ణ ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలి జర్ల లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....మహేశ్వరం రామక్రిష్ణ(35) గురువారం ఇంట్లో భార్యా అరుణ (26) భర్తతో గొడవ పడి ఇంట్లో నుండి బయటికి వెళ్ళిన వ్యక్తి ఆదివారం వెలి జార్ల మాజీ సర్పంచ్ అమృతమ్మ నరసింహారెడ్డి మామిడి తోటలో చింత చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు నిర్ధారించారు. వెలి జర్ల వాసి వృత్తి మేస్త్రి పనిగా జీవనం కొనసాగిస్తుండేవాడని , మృతుడి కి భార్య ఇద్దరు కుమారులు ఉన్నట్టుగా గుర్తించారు. భార్య ఫిర్యాదుతో విచారణ చేపట్టారు.

# అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : శంభీపూర్ క్రిష్ణ

మన సాక్షి గొంతుక/దుండిగల్/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ, బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు, కాలనీ వాసులు శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.





# రాయికల్ టోల్గేట్ సమీపంలో ప్రత్యేక తనిఖీలు

**నిఘా పెంచిన ఇన్స్పెక్టర్ ప్రతాప్ లింగం అధ్వర్యంలో ఏఎస్ఐ వెంకటేష్,సిబ్బంది.**


మన సాక్షి గొంతుక షాద్ నగర్:-

ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న సందర్భంగా షాద్ నగర్ రాయికల్ బైపాస్ టోల్ ప్లాజా సమీపంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. షాద్ నగర్ పరిధిలోని రాయికల్ టోల్ గేట్ సమీపంలోని ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద నిఘా పెంచారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, తనిఖీలు ముమ్మరం చేశారు. షాద్ నగర్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ లింగం ,ఏఎస్ఐ వెంకటేష్, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఇప్పటికే పలుచోట్ల ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును సీజ్ చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో సామాన్య ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరమున్నది. బ్యాంక్ నుంచి నగదును డ్రా చేస్తే సంబంధిత స్టేట్మెంట్, ఏటీఎం ద్వారా డ్రా చేస్తే దానికి సంబంధించిన రసీదు తప్పనిసరిగా తనిఖీ దగ్గర ఉంచుకోవాలి. 50వేలకు మించి నగదు, ఎంత విలువైన బంగారం ఆధారాలు లేకుండా తరలించరాదు. పోలీసుల తనిఖీల్లో పట్టుబడితే తప్పనిసరిగా ఆధారాలు చూపించాల్సి ఉంటుంది. లేదంటే ఈ నగదును, బంగారాన్ని సీజ్ చేసి కోర్టుకు స్వాధీన పరుస్తారు. ఎక్కువ మొత్తంలో నగదు, బంగారం పట్టుబడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. అంతే కాకుండా, ఐటీ శాఖకు అప్పగించి లెక్కలు చెప్పాల్సి వస్తుంది. గిఫ్టులు తరలించినా అవి అక్రమమని భావిస్తే తప్పనిసరిగా సీజ్ చేసే అధికారం ఎన్నికల అధికారులు ఆదేశాలు ఉంటాయని తెలిపారు. కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత సీజ్ చేసిన మొత్తాన్ని సమీపంలోని ట్రెజరీలో జమ చేస్తారు. ఈ విషయాన్ని 24 గంటల్లో కోర్టుకు తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో సాయి చరణ్, మహిపాల్, పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు

**కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ నూకల బాల్రెడ్డి**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశపూర్ గ్రామంలో రైతు రఘుపతి మరణానికి గత ప్రభుత్వం బి ఆర్ఎస్ పార్టీ బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ నూకల బాల్రెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండలంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ , వారి ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడే సంవత్సరం నరగా రైతు మండల ఆఫీసు చుట్టూ తిరిగినప్పుడు భూమికి పట్టా చేయలేదని తానే ఒప్పుకున్నాడని, ఆ ప్రభుత్వ పాలన గురించి ఆ ఎమ్మెల్యేనే చెప్పడం ప్రజలు చూస్తున్నారని తెలియజేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి ఘటనలు జరగకుండా, రైతుల సంక్షేమం కోసమే,ధరణి సమస్యలు ఎట్టకేలకు కొలిక్కి తెస్తుందన్నారు. వీటి పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. గతంలో మాదిరిగా కలెక్టర్ స్థాయిలో కాకుండా తహసీల్దార్లు, ఆర్డీఓలకు కూడా పరిష్కరించే బాధ్యతలు అప్పగించేలా ఆలోచన చేస్తోంది. విధి విధానాలు అమల్లోకి వస్తే మండల స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉంది. మండల స్థాయిలో పరిష్కారమయ్యే వాటిని తహసీల్దార్ వద్దనే చేసేలా, అక్కడ కానివి ఆర్డీఓకు పంపేలా.. అక్కడా పరిష్కారం కానివి కలెక్టర్కు పంపించేలా ఆలోచనలు చేస్తోంది. ఈ పద్ధతి అమల్లోకి వస్తే ధరణి భూ సమస్యలకు పరిష్కారం లభించనుంది. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కావు అని అన్నారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని, ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని ఇది ప్రజా పాలన ప్రజా ప్రభుత్వమని తెలియజేశారు.

# బిఆర్ఎస్ నేత కుమార్తె వివాహ ఎంగేజ్మెంట్ వేడుక..



మన సాక్షి గొంతుక/కుత్బుల్లాపూర్/బీరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్

125 డివిజన్ పరిధిలోని సిటీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో 125 డివిజన్ బీఆరెఎస్ బీసీ సెల్ అధ్యక్షులు పత్తి శ్రీనివాస్ కూతురి వివాహ ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో లో పాల్గొన్న 125 డివిజన్ బీఆరెఎస్ అధ్యక్షులు డి. విజయ్ రామ్ రెడ్డి ఈ కార్యక్రమంలో సుంకరి శివ ముదిరాజ్ డాక్టర్ శోబాన్ బాబు మల్లికార్జున్ విజయ్ నరేష్ పాల్గొన్నారు.

# రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ల సందర్భంగా మహిళ కార్యకర్తలతో సమావేశం



కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కే పి విశాల్ గౌడ్, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్..

మన సాక్షి గొంతుక/కుత్బుల్లాపూర్/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..

కుత్బుల్లాపూర్ గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, శ్రీ కెపి విశాల్ గౌడ్ అధ్వర్యంలో, నిర్వహించినటువంటి కాంగ్రెస్ పార్టీ సమావేశానికి, ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ విచ్చేసి సభను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయినందున, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలను తెలియజేశారు. మరి ముఖ్యంగా 127 రంగారెడ్డి నగర్ డివిజన్ లో మహిళలందరూ కూడా, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందుతున్నాయా లేదా తెలుసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు సరిగ్గా పనిచేస్తున్నారు లేదా చూడాలన్నారు, ఎందుకంటే ఇక్కడున్నటువంటి కొందరు బిఆర్ఎస్ నాయకులు అధికారులకు తొత్తులుగా మారి సంక్షేమ పథకాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేవా, ఒకవేళ అర్హులైన వారికి అందకపోతే, వాటిని అందజేయాలన్నారు. మరి ముఖ్యంగా మన మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా శ్రీమతి సునీత మహేందర్ రెడ్డి ప్రకటించినందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలను తెలియజేస్తున్నానన్నారు. అదేవిధంగా సునీత మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలను తెలియజేశారు. మనమందరము కష్టపడి సునీత మహేందర్ రెడ్డి గెలిపించుకోవాలన్నారు, అభ్యర్థి వచ్చిందా లేదా అని చూడకుండా, ప్రతి కార్యకర్త సైనికుని వలె పని చేయాలన్నారు, గతంలో బూతులలో కూర్చున్న వారిని పట్టించు కోలేదన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారికి భూతలలో మెటీరియల్ అందిందా లేదా, బూతులలో ఎవరు కూర్చుంటున్నారు, అట్టి విషయాలను సమన్వయపర్చుకోవాలన్నారు. మరి వచ్చే పార్లమెంటు ఎన్నికలలో సునీత మహేందర్ రెడ్డి ని మనం గెలిపించే విధంగా కంకణబద్దులం కావాలన్నారు. మరి ముఖ్యంగా 127 రంగారెడ్డి నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుజాత మరి వాళ్ళందరూ కూడా ఒకే ప్రాంతం కాకుండా ఇందిరాగాంధీ నగర్ మొదలుకొని సుమిత్ర నగర్, సౌభాగ్యనగర్, గుడెన్మెట్, గురుమూర్తి నగర్, ప్రతి బస్తీలో కూడా సుభిక్షమైన కార్యకర్తలను రూపొందించుకోవాలన్నారు, ప్రతిపక్షాలు దుష్ప్రచారలతో అన్నీ ఇచ్చిన కాంగ్రెస్ను మరిచిపోయేలా చేస్తున్నారు, పార్టీని బలోపేతం చేయాలంటే కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాలను, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ఇప్పించే ప్రయత్నం, కృషి చేయాలన్నారు ఆ రకంగా పనిచేయాలన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అర్హులైన ప్రజలకు అందిస్తామన్నారు,

బూత్ వైజ్ గా వెళ్లి మీరు పని చేయాలన్నారు. అన్ని కులాలను మతాలను కలుపుకోవాలన్నారు. అర్హులైన వారికి ఉచిత కరెంటు బిల్లు రాని వారి కోసం ఏ ఈ తో మాట్లాడి జీరో బిల్ చేయిస్తామన్నారు. మన దేశంలోనే అతిపెద్ద పార్లమెంటు నియోజకవర్గం మల్కాజ్గిరి అని అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా సునీత మహేందర్ రెడ్డి నీ ప్రకటించి, మహిళలకు సముచిత స్థానం కల్పించింది మన కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గతంలో సునీత మహేందర్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ గా,జడ్పిటిసి మెంబర్గా సేవ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్నారన్నారు ఎంతో అనుభవం గల వ్యక్తి, కాబట్టి మనమందరం కూడా ఆమెను గెలిపించుకోవాలని,మీ అందరినీ కోరుకుంటున్నానన్నారు.



**కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మహిళలకు సముచిత స్థానం...**

**- మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం..**

**- కాంగ్రెస్ పార్టీ హయాంలో పేద మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతి సాధ్యం**

**- 100 రోజుల్లో ఇచ్చిన మాటను కట్టుబడి నిలిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో రెండు పార్టీల పోటీకి నాంది...**

**- బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు...**

**- కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కేపీ విశాల్ గౌడ్**

ఆసియాలోనే అత్యధిక ఓటర్ల కలిగిన మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి సునీత మహేందర్ రెడ్డికి టికెట్ కేటాయించి మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానాన్ని దక్కించుకుందని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కేపీ విశాల్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. శనివారం తన నివాసంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చెందిన మహిళ కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో పేదలకు దగ్గర అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తూ ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజల్లో తీసుకొచ్చేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో సఫలీకృతులయ్యారని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న పరిపాలన దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలతో ఎంతోమంది పేద మధ్య తరగతి కుటుంబాలకు చేయూతనిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై యావత్ తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలలో భాగంగా ముందుగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజు ఆరోగ్య శ్రీ పథకం కింద పది లక్షల వైద్యారోగ్య బీమా, గృహజ్యోతి పథకంలో భాగంగా అర్హులైన నిరుపేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సాయం, మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500 కే గ్యాస్ సిలిండర్ తో పాటు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ ద్వారా గ్రూప్-1, గ్రూప్-2 లకు గ్రీన్ సిగ్నల్ తో పాటు టీచర్ల పోస్టులకు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరించి ఉద్యోగ అవకాశాలకు బాటలు వేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో 9 ఏళ్ల పరిపాలనలో పేదలకు దక్కని ఫలాలు కేవలం 100 రోజులు ఎంతోమంది ఎదురుచూస్తున్న సంక్షేమ పథకాలు ప్రభుత్వ ఉద్యోగాలు నిధులు నియామకాలపై స్పష్టత ఇచ్చి అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్లడంతో పాటు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న సునీత మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రజలు నమ్మే పరిస్థితులు లేదని, ఈడీ కేసుల తోనే తిరగాల్సిన గత్యంతరం ఏర్పడిందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్ తమకు పోటీ కాదని, కేవలం రెండు పార్టీలకే పోటీ ఉంటుందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసే సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 24

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం గణేష్ పల్లి గ్రమానికి చెందిన వడ్ల ఆంజనేయులు శనివారం రోజున అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు పిలుపుమేరకు,జెడ్పిటిసి ఎంబరి మంగమ్మ రామచంద్రం 5000,బిఆర్ఎస్ మర్కుక్ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి 5000, రూపాయలు స్థానిక ఎంపిటిసి గోలి నరేందర్ 3000, రూపాయలు,గ్రామ స్థానిక యల్ఐసి ఎజెంట్ బొగ్గుల కరుణాకర్ 2000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ పుట్ట మహేష్,రామరాజు,బాల్ రాజు,నగెష్,చారి,వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ రోడ్డు సమస్యల పరిష్కారానికై..మాజీ డిసిసి అధ్యక్షులు కే ఎం ప్రతాప్ ను కలిసిన శ్రీ ముద్దాపురం కాలనీవాసులు..



మన సాక్షి గొంతుక/కుత్బుల్లాపూర్/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్...


131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని, శ్రీ ముద్దాపురం కాలనీలో,కాలనీ నుండి కుత్బుల్లాపూర్ మెయిన్ రోడ్ వరకు రోడ్డును వేయించమని, రోడ్డు సమస్యను పరిష్కరించమని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ గారిని కోరిన, శ్రీ ముద్దాపురం కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, సంబంధిత అధికారులతో చర్చించి, ప్రజా సౌకర్యార్థం త్వరలో రోడ్డును వేయిస్తానన్నారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యను, పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దాపురం కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ కమిటీ సలహాదారులు కృష్ణారెడ్డి, ప్రధాన సలహాదారులు వెంకటేష్, అధ్యక్షులు జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ధనంజెయుడు, ఉప ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీహరి, సుధాకర్, కోశాధికారి హేమంత్, కార్యవర్గ సభ్యులు: రాజేష్, శివ, సాయికుమార్, జగన్మోహన్ రెడ్డి,శ్రీనివాస్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వర్గల్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్ నియామకం

**నియామక పత్రాలు అందజేసిన డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి**

మన సాక్షి గొంతుక : వర్గల్ మార్చి 24

సిద్దిపేట జిల్లా వర్గల్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా గౌరారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు గౌరారంలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ కు నర్సారెడ్డి నియామక పత్రాలు అందజేస్తూ వర్గల్ మండలంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, కాంగ్రెస్ నాయకులు తాల్ల భాను గౌడ్,పూదరి కర్ణాకర్ గౌడ్,గుండు నర్సింలు గౌడ్, నరేందర్ రెడ్డి,పొన్నాల నర్సారెడ్డి, నందు తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలి

## – మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**మన సాక్షి గొంతుక/మేడ్చల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్,బిజెపి పార్టీలను ఓడించాలని కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం తూముకుంట మున్సిపల్ పరిధిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ వజ్రాష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు,సుధీర్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ పార్టీ శరత్ చంద్ర రెడ్డి ,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునిత మహేందర్ రెడ్డిని గెలిపించి రేవంత్ రెడ్డి పరిపాలనలో మరింత శక్తిని ఇవ్వాలని చెప్పారు.గత ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉండి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డిని మల్కాజ్గిరి ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు.మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గానికి ఉన్న ప్రత్యేకత రాష్ట్రంలో మిగిలిన పార్లమెంట్ నియోజకవర్గాలకు ఉండదని చెప్పారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మల్కాజ్గిరి పార్లమెంట్ సమస్యలపై పూర్తి అవగాహనతో ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రులందరూ కలిసికట్టుగా 100 రోజుల ప్రజలకు ప్రజా పాలన అందించామన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు అందరికీ పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని చెప్పారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పనిచేసిన అనుభవంతో మల్కాజ్గిరి పార్లమెంట్లో ఉన్న సమస్యలపై అవగాహన ఉందని చెప్పారు.రాష్ట్రంలో మొత్తం కాంగ్రెస్ పార్టీ 14 పార్లమెంట్ స్థానాలను గెలుస్తుంది అన్నారు.50వేల పై చిలుకు మెజారిటీతో మల్కాజ్గిరి పార్లమెంటు తను గెలుపొందడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు రవి ముదిరాజ్,జవహర్ నగర్ కార్పొరేటర్ నీహారిక గౌడ్,తుంకుంట మున్సిపల్ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి,ఏ బ్లాక్ వేణుగోపాల్ రెడ్డి ,బి బ్లాక్ మహేష్ గౌడ్,కౌన్సిలర్ల చాప రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటిచూపు పరీక్షలు

## కళ్ళజోడు అద్దాలు అందజేత




**మన సాక్షి గొంతుక :మొయినాబాద్ రూరల్**

:మొయినాబాద్ మండలం లోని హిమాయత్నగర్ గ్రామానికి చెందిన ఎల్లేష్ తను పూర్వం (గవర్నమెంట్) స్కూల్ లో చదువుకున్న అభిమానం తో ఇప్పుడు చదువుకుంటున్న విద్యార్థులకు కంటి పరీక్ష చేయించి, కంటి చూపు తక్కువ వున్న వారికి & పాయింట్ ఉన్న విద్యార్థులకు కళ్ళ జోళ్ళు, తను పని చేస్తున్న,ఐసీఐసీఐ కంపెనీ సహకారం తో అందించటం జరిగింది.ఇలాంటి కార్యక్రమలు యువత ముందుండాలని కోరారు!ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయలు. గ్రామస్తులు పాల్గొనడం జరిగింది!

# భారతీయ సంస్కృతిని గౌరవించాలి

## – మాజి ఛైర్మెన్ గుండేటి ఐలయ్య యాదవ్



**మన సాక్షి గొంతుక ఓదెల :**

ఓదెల మండలం హరిపురం గ్రామంలో జాజిరి ఆట ఆడిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి ఛైర్మెన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈరోజులలో గ్రామాలలో పెద్దగా ఈ ఆటలు పట్టించుకోవడం లేదని మన ముందు తరాల వాళ్ళకి మన సంస్కృతి సంప్రదాయాలు ఆటలు పాటలు వారికి నేర్పించాలని భారతీయ సంస్కృతిని ప్రతి ఒక్కరు గౌరవించాలని మన జాగిరి ఆటను మరిచిపోకూడదని ఉద్దేశంతో చిన్నపిల్లలు మరియు గ్రామ పెద్దలతో కలిసి మెలిసి జాగిరి ఆడడం జరిగిందని మన పల్లెలలో నిండు పున్నమి వేళలకు తొమ్మిది రోజులు ఆడి పాడి చివరి రోజున కామ దానం చేస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో గుండేటి కృష్ణస్వామి.ఈది మల్లయ్య , అమ్ముల మల్లయ్య,తొట్ల సారయ్య,మాకోటి మల్లయ్య , రాజు,అట్టపెల్లి వీరస్వామి , మాకోటి ఓదేలు గ్యారబోయినర లింగయ్య , తొట్ల శ్రీకాంత్.అట్టపెల్లి మధు , గడ్డంబన్నీ.మాటూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.






# సిద్దిపేట లో శ్రీరామకోటి భక్త సమాజం నిర్వహించినకోటి తలంబ్రాల దీక్ష

## కోటి తలంబ్రాల దీక్ష అద్భుతం

**మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 24**

సిద్దిపేట లోని మార్కండేయ స్వామి దేవాలయంలో ఆదివారం నాడు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు నిర్వహించిన గోటి తలంబ్రాల కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రామనామాన్ని స్మరణ చేస్తూ గోటితో ఒడ్లను ఒలిచి తమ భక్తిని చాటుకున్నారు.మా సిద్దిపేట గ్రామానికి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారు గోటి తలంబ్రాలు తీసుకొచ్చి మమ్మల్ని కూడా శ్రీరాముని కల్యాణ తలంబ్రాల్లో పాలు పంచుకునే మహా భాగ్యాన్ని కల్గించినందుకు వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యకులు కాముని రాజేష్ పాల్గొని రామకోటి రామరాజును ఘనంగా సన్మానించి అనంతరం మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు మా గ్రామానికి వచ్చి మమ్మల్ని గోటి తలంబ్రాల్లో బాగా స్వాములను చేయడం రామకోటి రామరాజు కృషి, పట్టుదల అభినందనీయమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా భాద్యులు బైరి మురళి,నరేష్ చారి,అయిత శ్రీకాంత్,సురేష్,దేవేందర్, మహేష్,లక్ష్మణ్,నగేష్ జీ, సురేందర్ తదితరులు ప్పాల్గొన్నారు.

# హెూళీ ఆనందాల రంగుల కేళీ



మనిషి జీవితం రంగుల మయం కావాలి
రాగ ద్వేషాలకు అతీతంగా
జీవితం రంగులమయమని
తెలిపేది హెూళీ....
కుల మత బేధం లేకుండా
ధనిక పేద మధ్య తరగతి తేడా లేకుండా ప్రజలంతా
ఆనందోత్సావాలతో
జరుపుకునే పండుగ
హెూళీ చిగురించే ఆకులు
వికసించే పుష్పాలు
వసంత రుతువు ఆగమనం
ప్రకృతి రంగులమయ మైనట్లు
మనిషి జీవితం సుఖ దుఃఖాల కలబోత
మనిషి జీవితం రంగుల మయం కావాలని ప్రకృతి ఇచ్చే సంకేతానికి హెూళీ
ప్రతీక కావాలి
వయసుతో నిమిత్తం
లేకుండా అన్ని వయసుల వారు సందడి చేసేది హెూళీ
చెడు మీద మంచి సాధించిన
విజయానికి ప్రతీక హెూళీ
మనలో ఉన్న చెడును దహనం చేసి
ప్రేమ అనురాగం
ఆప్యాయత అభిమానం
అనుబంధాల వికాసానికి హెూళీ ఆలంభణ కావాలి
హెూళీ రోజు చల్లుకునేవి
రంగులు కావు
అనురాగ ఆప్యాయతలు
కలిసిన పన్నీటి రంగుల జల్లులు
జీవితంలో నిర్మలత్వం
స్వచ్ఛమైన మనసుతో
సమాజంలో ప్రేమను
పెంచి పంచడమే హెూళీ పరమార్థం కావాలి

హెూళీ అందరి జీవితాలలో నూతన వెలుగులు నింపాలి
హెూళీ మన జీవితంలో తేవాలి సుఖ శాంతి సౌభాగ్య విజయాలను
హెూళీ మన జీవితంలో నింపాలి అనంద పరిమళాలు...

మన సాక్షి గొంతుక పాఠకులకు అందరికీ హెూళీ పండుగ శుభ్కాంక్షలు......

**నేదునూరి కనకయ్య**
**రాష్ట్ర అధ్యక్షులు**
**(తెలంగాణ ఎకానమిక్ ఫోరం**
**సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక)**
**సెల్ : 9440245771**

# ప్రతి ఎన్నికకు ఓ పార్టీ మారే ప్రతాప్ రెడ్డికి నర్సారెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు : రంగారెడ్డి

## కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశంలో రంగారెడ్డి



**మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 24**

పాములపర్తి గ్రామంలో మర్కుక్ మండల కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యక్ష ఎన్నికల్లో వార్డు సభ్యునిగా కూడా గెలువ లేని,ప్రతి ఎన్నికకు ఒక పార్టీ మారే మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డికి గజ్వేల్ మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే నర్సారెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మర్కుక్ మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఆదివారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని పాములపర్తి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి వర్గల్ రంగారెడ్డి విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ 2014లో టిడిపి పార్టీ తరపున పోటీచేసి ఓడిపోయి అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి 2018లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి అందులో ఓడిపోయి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉందని అందులో చేరి భూకబ్జాలు చేసిన ప్రతాప్ రెడ్డి ,నర్సారెడ్డి భూ కబ్జాలు చేసిండు అని ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అని,ఎప్పటికప్పుడు పూటకో పార్టీ మారడం సిగ్గు అనిపించడం లేదా అని మండిపడ్డారు.నిన్ను చూస్తే నర్సారెడ్డికి కాదు భయం నర్సారెడ్డిని చూస్తేనే నీకు భయం 2009 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నిన్ను ఓడించింది నర్సారెడ్డి కాదా అని అన్నారు.మా నాయకుని పై లేనిపోని ఆరోపణలు చేస్తే గతంలో కోపరేటివ్ ఎన్నికల్లో పట్టిన గతే ఇప్పుడు పునరావృతం అవుతుందని హెచ్చరించారు.రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ప్రతాప్ రెడ్డి చెరి ఆస్తులు సంపాదించుకుంటున్నాడని, మా నాయకుడు గత 40 సంవత్సరాలలో ప్రజాసేవలో ఉంటూ తన సొంత ఆస్తులు అమ్ముకుంటూ ప్రజాసేవ చేస్తున్నాడని అలాంటి నాయకుని పై లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తే నాలుక కోస్తాం అని హెచ్చరించారు.ప్రతాప్ రెడ్డి నీ మళ్ళీ కాంగ్రెస్ పార్టీలకు రాణిచ్చే ప్రసక్తే లేదన్నారు.ఈ కార్యక్రమంలో పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి,పాతూరు తాజా మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు,మండల ఉపాధ్యక్షులు నర్సింలు, యాదగిరి,పాములపర్తి తాజా మాజీ ఉపసర్పంచి పద్మా నర్సింలు కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పాతూరు నర్సింలు,దామరకుంట పత్తి నర్సింలు,నాయకులు వనం ఆంజనేయులు, క్రాంతి,శ్రీను,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రాబోయే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీదే విజయం

### బి ఆర్ ఎస్ నేత మిట్టు



మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 24

రాబోయే ఎంపీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు అఖండ విజయం సాధిస్తారని బిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా నాయకుడు మిట్టు అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బిఆర్ఎస్ ఎస్ పార్టీ జిల్లా నాయకుడు మిట్టు మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని మాయ మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో ప్రజలు లేరని,బీజేపీ పార్టీ కి క్యాడర్ లేదని రాబోయే ఎంపి ఎన్నికల్లో మెదక్ ఎంపీ గా పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి జర్నలిస్టులు

### డిసిసిబి సిద్దిపేట అధ్యక్షులు నర్సారెడ్డి



మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 24

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ డైరీని సిద్దిపేట డిసిసిబి అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి టీజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు నిజాన్ని నిర్భయంగా రాయాలని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. గత పాలకులు జర్నలిస్టులను మరిచారు అని జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. గతంలో అనేకసార్లు కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు , అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. పేదల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని పార్టీని ప్రజలు ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ చారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సిద్ధాల రవి,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన వడ్లకు బోనస్ ఇచ్చి ఆదుకోవాలి



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ మొదటి నుండి వడ్లు కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ అయిన రైతులకు వరి ధాన్యానికి(వడ్లకు) క్వింటాల్ కు మద్దతు ధర పై 500 బోనస్ ఇచ్చి ఆదుకోవాలి.ప్రస్తుతం యాసంగి వరి పంట కోతలు మొదలైన సందర్బంగా కోనుగోలు కేంద్రాల నిర్వహణ గురించి తప్ప వడ్లకు క్వింటాల్ కు ఐదు వందల రూపాయల చొప్పున ఇచ్చే బొనస్ గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు.దాని ఫలితంగా ఆరుగాలం కష్టపడ్డ రైతులకు కడగండ్లు మిగులుతున్నాయి తప్ప ఏమీలేదు.ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం,వ్యవసాయశాఖ అధికారులు రైతుల పక్షాన నిలిచి వారికి రావాల్సిన క్వింటాళ్ వడ్లకు ఐదు వందల రూపాయల చొప్పున బోనస్ ను ఇచ్చి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉన్నది.

కోలకాని భూమయ్య
న్యాయవాది,
గర్శకుర్తి కరీంనగర్ జిల్లా

# నూతన వధూవరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే పల్లా



మన సాక్షి గొంతుక /బచ్చన్న పేట :

బచ్చన్నపేట మండలకేంద్రంలోని ఎస్ వి గార్డెన్ లో జరిగిన పట్టణ అధ్యక్షులు గంధ మల్ల నరేందర్ అన్న కిష్టయ్య కూతురు దివ్య రాజు వివాహ వేడుకలో ఆదివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా నూతన వధూవరులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇర్రి రమణారెడ్డి, గంగం సతీష్ రెడ్డి, చల్లా శ్రీనివాసరెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్ , ఈదులకంటి ప్రతాపరెడ్డి ,గుర్రపు బాలరాజు, జిల్లా సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తుల అరెస్టు

### 925 గ్రాముల గంజాయి స్వాధీనం



మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 24

జగదేవపూర్ పరిధిలోని కేసు యొక్క వివరాలు గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి తెలియపరుస్తూ జగదేవపూర్ గ్రామ పరిధిలోని ఏఎంఆర్ కాల్వ వద్ద గంజాయి అమ్ముతున్నారని సమాచారం తెలుసుకున్న జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ తన సిబ్బందితో కలిసి కాల్వ వద్దకు వెళ్లి అనుమానస్పదంగా బైక్ పై తిరుగుతున్న జురు ఆకాష్ వయస్సు 19 సంవత్సరాలు, గ్రామం ధర్మారం,బర్రెంకల శశిధర్ వయస్సు 23 సంవత్సరాలు గ్రామం పీర్లపల్లి,దోమ మైపాల్ వయస్సు 23 సంవత్సరాలు గ్రామం జగదేవపూర్,రాయవరం నవీన్ వయస్సు 24 సంవత్సరాలు గ్రామం జగదేవపూర్ నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా వారి వద్ద ఉన్న గంజాయి ప్యాకెట్లను చూపించినారు ఎక్కడ నుండి వచ్చినాయని ఎస్ఐ విచారించగా మునిగడప గ్రామంలోని దేవుని నవీన్ కుమార్ నుండి గంజాయి కొనుగోలు చేసినట్లు వారు తెలిపినారు. మునిగడప గ్రామంలోని నవీన్ కుమార్ ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా అతని నుండి 325 గ్రాముల గంజాయితోపాటు రెండు వేల రూపాయలను స్వాధీన పరుచుకున్నారు.పై ఐదుగురిపై కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది.పై ఐదుగురి వద్ద నుండి గంజాయి స్వాధీనం చేసుకుని గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి,అయిదుగురు నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది.

ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి,ఎస్ఐ చంద్రమోహన్,ఇరువురు మాట్లాడుతూ గ్రామాలలో మరియు హెూటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లుగానే కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చెన్నూరు నియోజకవర్గంలో నీటిగోస

- త్రాగునీటి వసతులు కరువై పోరుబాట పడుతున్న మహిళలు
- పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు మద్దెల భవాని






మన సాక్షి గొంతుక మార్చి 24(చెన్నూరు)

త్రాగునీటి వసతులు కరువై చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిలబడి తమకు నీటి వసతి కల్పించాలని నాయకులను కోరిన పాపానికి మహిళలపై కేసులు నమోదు చేస్తున్న ఘటనలు చెన్నూరులో చర్చనీయాంశంగా మారాయి. పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు మద్దెల భవాని మాట్లాడుతూచెన్నూరులో ప్రజలు త్రాగునీటి వసతులు లేక తీవ్ర అవస్థలు పడుతుంటే అది చూసి చలించి పోరుబాట పడితే, వసతులు కల్పించాల్సిన నాయకులే తమపై అక్రమ కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత మాత్రాన ప్రజలు నీరు లేక ఎండిపోవాల్సిందేనా, నాయకుల తప్పిదాలను కప్పి పుచ్చుకోవడానికే తమతో పాటు వచ్చిన నిరుపేద మహిళలపై కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తున్నాము అని తెలిపారు. సాధారణ ప్రజలు పోలీస్ స్టేషన్లో అర్జీ పెట్టుకుంటే స్పందించని పోలీసులు తమపై కేసు నమోదు చేయడంలో మాత్రం ప్రత్యేక చొరవ చూపించడంలో అంతర్యం ఏంటో అర్థం కావడం లేదు. పదిహేనేళ్ల ఉద్యమంలో మేము కేసులకు భయపడిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా తమపై నమోదు చేయబడిన అక్రమ కేసులను కొట్టివేసి, నియోజకవర్గ ప్రజల త్రాగునీటి కష్టాలను తీర్చడానికి ఎమ్మెల్యే కృషి చేయాలి. లేని పక్షంలో అధికార పార్టీకి వ్యతిరేకంగా నియోజకవర్గంలో ప్రతి గడపకు తిరుగుతూ, ప్రచారం నిర్వహిస్తాం అని అన్నారు.

# రైతులు బాగుపడాలని కాల్వలు తవ్వించింది కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రు నాయక్
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



మన సాక్షి గొంతుక/పెద్దవంగర

పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ.. ఏ ఒక్క కాల్వ కూడా తవ్విన దాఖలాలు లేవు... ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్.ఆదివారం మండలంలో ని ఆర్కే తండా పరిధిలో ని సర్పంచ్ తండా లో ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఘన్పూర్ రిజర్వాయర్ నుండి చెన్నూరు రిజర్వాయర్ వరకు.. రైతులు బాగుపడాలన్న ఉద్దేశంతోటి కాలువలు తవ్వించింది కాంగ్రెస్ ప్రభుత్వం.. కానీ కమీషన్లకు కక్కుర్తి పడి పది సంవత్సరాల నుండి కూడా చెన్నూరు రిజర్వాయర్ ను ఓపెన్ చేయకుండా రైతులను ముంచింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు.ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆనాడు రైతులు బాగుండాలని కాలువలు తవ్వించింది కాంగ్రెస్ ప్రభుత్వమే..ఈరోజు రైతులను ఆదుకునేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు.నోరు ఉంది కదా అని విమర్శించుకుంటు పోతే ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బుద్ధి చెపుతారని అన్నారు.మూడు సార్లు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, 5 సంవత్సరాలు రాష్ట్ర మంత్రి పదవి అనువబించి పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు ఎందుకు పూర్తి చెయ్యలేదో చెప్పాలని డిమాండ్ చేసారు.. ఇప్పుడు ఫోటోలకు ఫోజులిస్తూ రైతుల కోసం ముసలి కన్నీరు కారవడం విడ్డురంగా ఉంది అని వాపోయారు.ఎర్రబెల్లిని ఒక్కటి అడుగుతున్న రైతులపై అంత ప్రేమ ఉంటే 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రిజర్వాయర్ పనులు ఎందుకు పూర్తి చెయ్యలేదో ప్రజాక్షేత్రంలో తెలపాలి అని డిమాండ్ చేశారు.రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని అనడం దయ్యాలు వేదాలు పలికినట్టుగా ఉందని.. మీ ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు ఎంత నష్టపరిహారం అందించారో తెలపాలని అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సుధాకర్ రావు సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా



మన సాక్షి గొంతుక ప్రతినిధి/కొడకండ్ల/జనగామ:

పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలం తన స్వగ్రామం వడ్డే కొత్తపల్లి గ్రామంలో పూర్వ చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్నెమురుగోమ్ముల సుధాకర్ రావు సంతాప సభ కార్యక్రమంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎమ్మెల్యే పల్లా పూలు చల్లి నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ డాక్టర్ గా జనానికి డాక్టర్ నెమురుగోమ్ముల సుధాకర్ రావు గారు అనేకవైద్యసేవలందించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటు న్నాను.వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియచేస్తున్నానని ఎమ్మెల్యే పల్లా పేర్కొన్నారు.